RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ - సంపుటి :11 - సంచిక : 319- పేజీలు : 4 వెల : రూ : 3- బుధవారం 11 ,ఏప్రిల్ 2023

## హై లైట్స్

రౌస్ అవెన్యూ కోర్టులో కేజ్రీవాల్‌కు చుక్కెదురు..!



డిల్లీ - వాస్తవ తెలంగాణ: ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కి రౌస్ అవెన్యూ కోర్టు మరో షాక్ తగిలింది. వారానికి ఐదుసార్లు న్యాయవాదులను కలిసేందుకు అనుమతి కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. ప్రస్తుతం సీఎం వారానికి రెండుసార్లు న్యాయవాదులను కలిసేందుకు అవకాశం ఉన్నది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో ఈడీ తనను అరెస్టు చేయడాన్ని సవాల్ చేస్తూ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను మంగళవారం హైకోర్టు తిరస్కరించింది. దీంతో కేజ్రీవాల్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. సీబీఐ, ఈడీ కేసుల ప్రత్యేక న్యాయమూర్తి కావేరి బవేజా ఊరటనిచ్చేందుకు సరైన కారణాలు లేవని పేర్కొంటూ కేజ్రీవాల్ పిటిషన్‌ను తిరస్కరించారు.కేజ్రీవాల్ చేసిన విజ్ఞప్తిని ఈడీ వ్యతిరేకించింది. ఇదిలా ఉండగా.. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ-2021 సంబంధించిన మనీలాండరింగ్ కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టు చేసింది. ఆ తర్వాత ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ హాజరుపరిచింది. మార్చి 28 వరకు ఈడీ కస్టడీకి ఇవ్వగా.. తనను అరెస్టును రిమాండ్‌ను కేజ్రీవాల్ హైకోర్టులో సవాల్ చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు తనను అరెస్టు చేసిన మనీలాండరింగ్ నిరోధక చట్టం (%ూమీూా%)ని కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని కేజ్రీవాల్ ఆరోపించారు. మార్చి 28న రౌస్ అవెన్యూ కోర్టు ఈడీ కస్టడీని ఏప్రిల్ ఒకటి వరకు.. ఆ తర్వాత ఏప్రిల్ 15 వరకు జ్యుడీషియల్ కస్టడీకి పంపింది.

## నోబెల్ గ్రహీత పీటర్ హిగ్స్ కన్నుమూత



బ్రిటన్‌కు చెందిన ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త, నోబెల్ అవార్డు గ్రహీత పీటర్ హిగ్స్(94) సోమవారం కన్నుమూశారు. స్వల్ప అనారోగ్యానికి గురైన ఆయన తన ఇంట్లో తుదిశ్వాస విడిచారని ఎడిన్‌బర్గ్ యూనివర్సిటీ ప్రకటించింది.లండన్, ఏప్రిల్ 9: బ్రిటన్‌కు చెందిన ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త, నోబెల్ అవార్డు గ్రహీత పీటర్ హిగ్స్(94) సోమవారం కన్నుమూశారు. స్వల్ప అనారోగ్యానికి గురైన ఆయన తన ఇంట్లో తుదిశ్వాస విడిచారని ఎడిన్‌బర్గ్ యూనివర్సిటీ ప్రకటించింది. ఈ యూనివర్సిటీలో పీటర్ హిగ్స్ దాదాపు 50 ఏండ్లు ప్రొఫెసర్‌గా పని చేశారు. 1964లో ఆయన కనుగొన్న ద్రవ్యరాశి కణ సిద్ధాంతానికి గానూ 2013లో నోబెల్ అవార్డు దక్కింది. బెల్జియంకు చెందిన మరో భౌతిక శాస్త్రవేత్త ఫ్రాన్కోయిస్ ఎంగ్లర్ట్‌తో కలిసి సంయుక్తంగా హిగ్స్ నోబెల్ అందుకున్నారు.

**అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి**



# అన్నదాతకు ప్రభుత్వం గుడ్‌న్యూస్..




హైదరాబాద్ - వాస్తవ తెలంగాణ: తెలంగాణలోని రైతులకు ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో ఇప్పటికే ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం కాగా.. జూన్ నెలాఖరు వరకు మూడు నెలల పాటు కొనుగోలు చేయాలని పౌరసరఫరాల సంస్థ నిర్ణయం తీసుకుంది. రబీ సీజన్‌లో మొత్తంగా 75.40 లక్షల టన్నుల ధాన్యం కొనుగోళ్లకు కార్యాచరణ ప్రారంభించింది. ఈ మేరకు జిల్లాలు, నెలల వారీగా కొనుగోలు చేయాల్సిన ధాన్యం అంచనాలు సిద్ధం చేసుకుంది.మే నెలలో వడ్లు భారీ ఎత్తున వస్తాయని అధికారులు భావిస్తున్నారు. మొత్తం టార్గెట్‌లో సుమారు 57 శాతం ఈ ఒక్క నెలలో కొనుగోలు చేయాల్సి ఉంటుందని అధికారుల అంచనా వేస్తున్నారు. ఏప్రిల్‌లో 19,20,846 టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యాన్ని పౌరసరఫరాల సంస్థ నిర్దేశించుకుంది. అలాగే మేలో 42,83,558 టన్నులు, జూన్‌లో 13,36,461 టన్నులుగా టార్గెట్ పెట్టుకున్నారు.ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలు ప్రారంభించటంతో రైతులు కోతలకు రెడీ అయ్యారు. రాష్ట్రంలో వరి కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయి. మార్చి తొలివారంలో నల్గొండ, నిజామాబాద్ జిల్లాల్లోని కొన్ని మండలాల్లో కోతలు మొదలు కాగా.. రెండు, మూడో వారం నుంచి జగిత్యాల, జనగామ, నిర్మల్ జిల్లాల్లో కోతలు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం వరంగల్, సిరిసిల్ల, ఖమ్మం, కొత్తగూడెం, నారాయణపేట, రంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, పెద్దపల్లి జిల్లాల్లో కోతలు మొదలయ్యాయి. మిగతా జిల్లాల్లో మూడు, నాలుగో వారాల్లో కోతలు ఆరంభం కానున్నాయి.

# 'ఇంతకన్నా జగన్ పాలనకు ఇచ్చే సర్టిఫికెట్ ఇంకేం ఉంటుంది'



చంద్రబాబుది బోగస్ రిపోర్టు అయితే..తనది ప్రోగ్రెస్ రిపోర్ట్ అన్నారు జగన్. ఐదేళ్ల పాలనలో స్వయం ఉపాధిని ప్రోత్సహించామని.. జాబు రావాలంటే జగన్ కావాలని చెప్పారు ముఖ్యమంత్రి. పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో మేమంతా సిద్ధం సభలో ఆయన ప్రసంగించారు. తన హయాంలో..'చంద్రబాబుది బోగస్ రిపోర్టు అయితే..తనది ప్రోగ్రెస్ రిపోర్టు అన్నారు జగన్. ఐదేళ్ల పాలనలో స్వయం ఉపాధిని ప్రోత్సహించామని.. జాబు రావాలంటే జగన్ కావాలని చెప్పారు ముఖ్యమంత్రి. పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో మేమంతా సిద్ధం సభలో ఆయన ప్రసంగించారు. తన హయాంలో 2లక్షలకు పైగా జాబులిచ్చామని.. బాబు వస్తే వాలంటీర్లను తీసి.. చంద్రబాబు కమిటీలతో నింపేస్తారని మండిపడ్డారు. వాలంటీర్ల వ్యవస్థను చూస్తుంటే చంద్రబాబు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు సీఎం జగన్.ఇన్నాళ్లూ వాలంటీర్ల వ్యవస్థపై విషం చిమ్మిన చంద్రబాబు, పవన్ కల్యాణ్.. ఇప్పుడు 10 వేలు జీతం ఇస్తామంటున్నారని.. ఇంతకంటే జగన్ పాలనకు ఇచ్చే సర్టిఫికెట్ ఏం ఉంటుందని ప్రశ్నించారు. పల్నాడు జిల్లా పిడుగురాళ్ల బహిరంగ సభలో మాట్లాడిన జగన్.. చంద్రబాబు కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

## చంద్రయాన్-4పై కీలక అప్‌డేట్ ఇచ్చిన ఇస్రో చీఫ్



డిల్లీ - వాస్తవ తెలంగాణ:చంద్రుడిపై మరిన్ని ప్రయోగాలు చేపట్టేందుకు ఉద్దేశించిన 'చంద్రయాన్-4' ప్రయోగంపై భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. ప్రస్తుతం ఈ ప్రయోగం అభివృద్ధి దశలో ఉందని చెప్పారు.పంజాబ్ లుథియానాలోని ఓ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సోమనాథ్ పాల్గొని మాట్లాడారు. అంతరిక్ష పరిశోధన అనేది నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఈ విషయంలో మన దేశం గొప్ప పురోగతిని సాధిస్తోందన్నారు. చంద్రుడిపై తదుపరి మిషన్‌కు ఇస్రో కట్టుబడి ఉన్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. 2040 నాటికి చంద్రుడిపై ల్యాండింగ్ చేయాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిందని, ఇస్రో నిరంతరం దానిపై పనిచేస్తోందని ఆయన అన్నారు.'చంద్రయాన్-4 అనేది చంద్రయాన్ సిరీస్‌కు కొనసాగింపు. ఇది ఇప్పుడు అభివృద్ధి దశలో ఉంది. 2040లో ఒక భారతీయుడు చంద్రుడిపై అడుగుపెడతాడని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. అది జరగాలంటే మనం వివిధ రకాల చంద్రుడిపై అన్వేషణను

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు చెప్పిన కేసీఆర్



హైదరాబాద్ - వాస్తవ తెలంగాణ: ముస్లిం సోదర సోదరీమణులకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈద్ ఉల్ ఫితర్ శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజుల పాటు జరిగిన రంజాన్ ఉపవాస దీక్షలు, పేదలకు సంతర్పన కార్యాలు, తెలంగాణ వ్యాప్తంగా గొప్ప ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపాయని అన్నారు.తమ పదేండ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ, సర్వమతాల సమాహారంగా, గంగా జమునా తెహజీబ్‌కు ఆలవాలంగా నెలకొల్పామని కేసీఆర్ అన్నారు. లౌకికవాద సాంప్రదాయాలను పాటిస్తూ తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలబెట్టామని చెప్పారు. రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా, సుఖసంతోషాలతో జీవించేలా దీవించాలని ఆ దైవాన్ని ప్రార్థిస్తున్నానని అన్నారు.

## న్యూజిలాండ్ వీసా నిబంధనలు మరింత కఠినం



వెల్లింగ్టన్: ఉపాధి కోసం న్యూజిలాండ్ బాట పట్టే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతున్నది. గత ఏడాది న్యూజిలాండ్‌కు రికార్డు స్థాయిలో వలసలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఉపాధి వీసా నిబంధనల్లో మార్పులు తేవాలని ఆ దేశ ప్రభుత్వం నిర్ణయించింది. నైపుణ్యం కల సెకండరీ టీచర్లను ఆకర్షించడం కోసం కూడా న్యూజిలాండ్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఇమ్మిగ్రేషన్ మంత్రి ఎరికా స్టాన్‌ఫోర్డ్ ఒక ప్రకటనలో తెలిపారు.అదే సమయంలో నైపుణ్యాల కొరత లేని ఉద్యోగాల కోసం న్యూజిలాండ్ ప్రజలు ముందు వరుసలో ఉండేలా చూసుకోవాలని ఆమె పేర్కొన్నారు. గత సంవత్సరం సుమారు లక్షా 73 వేల మంది ప్రజలు న్యూజిలాండ్‌కు వలస వచ్చారని ఆమె వెల్లడించారు. న్యూజిలాండ్ జనాభా సుమారు 5.1 మిలియన్లు. కాగా కరోనా అనంతరం ఈ దేశానికి వలసలు బాగా పెరిగాయి.

## అధికారంలోకి రాగానే కుల గణన చేపడతాం



వాస్తవ తెలంగాణ- బిహార్ : రానున్న లోక్‌సభ ఎన్నికలకు సమాజ్‌వాదీ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను ఆ పార్టీ చీఫ్, యూపీ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ బుధవారం విడుదల చేశారు. 2025 నాటికి కుల గణన చేపడతామని, అగ్నిపథ్ స్కీమ్‌ను రద్దు చేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించారు. అఖిలేష్ యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలో విపక్ష ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటైన అనంతరం కుల గణన చేపడతామని చెప్పారు.2025 నాటికి ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు ఖాళీగా ఉన్న ప్రభుత్వ పోస్టులను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. అగ్నిపథ్ స్కీమ్‌ను రద్దు చేసి సాయుధ దళాలకు రెగ్యులర్ రిటైర్మెంట్‌ను వర్తింపచేస్తామని అఖిలేష్ యాదవ్ తెలిపారు.రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య పరిరక్షణ, మీడియా స్వేచ్ఛా హక్కు, సామాజిక న్యాయ హక్కు దేశ అభివృద్ధికి కీలకమని విజన్ డాక్యుమెంట్‌లో పొందుపరిచామని అఖిలేష్ తెలిపారు. కుల గణన లేకుండా సమ్మిళిత వృద్ధి సాధ్యం కాదని,

# ఆధునిక యుగ తధాగధుడు మహాత్మా జ్యోతిరావు పూలే



నేడు (ఏప్రిల్ 11) రాష్ట్రపిత మహాత్మా జ్యోతిరావు పూలే 198 జయంతి.

'ప్రాచీన యుగంలో బుద్ధుడు, ఆదునిక యుగంలో మహాత్మా జ్యోతిరావు పూలే నాకు గురువులు' అని భారత రాజ్యంగా నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. దళిత, గిరిజన, బలిహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేయడం ద్వారా 'రాజ్యాధికార సాధనకి' కృషి చెయ్యాలని పూలే సూచించారు. ఆ సూచనను డా. అంబేద్కర్ మనస్ఫూర్తి గా అంగీకరించారు కనుకనే నవీన యుగంలో పూలే నాకు గురువని ఆయన అన్నారు. భారతజాతికి స్ఫూర్తి నిచ్చిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్ర లోని పూణే నగరంలో జన్మించారు. తల్లితండ్రులు గోవిందరావు పూలే, చిమనాభాయి. బాల్యంలోనే తల్లిని కోల్పోయారు జ్యోతిరావు పూలే. మాలి కులంలో పుట్టిన పూలే చిన్ననాటి నుంచి ఆధిపత్య వర్గాల అహంకరానికి గురయ్యారు. పీష్వాల పాలనాకాలమది. క్రింది కులాల పిల్లలు కేవలం పశువులు, గొర్రెలు మేపటానికే పరిమితమయ్యేవారు. మట్టిపనులు చేసేవారు. పూలే పూర్వీకులు పీష్వాలకు పూలు, పూలదండలు తీసుకువెళ్ళేవారు. పూలదండలు అల్లేవారు కాబట్టే వారి కులానికి 'మాలి' అనే పేరు వచ్చింది. జ్యోతిరావు పూలే చిన్ననాటి నుండి చదువుపట్ల అమితమైన ఇష్టం చూపేవారు. ఏడేళ్ల వయసులో మరాఠా పాఠశాలలో చేరారు. ఇది సహించలేని కొన్ని వర్గాలవారు పూలే కుటుంభంపై దాడి చేశారు. శూద్రులు చదువుకుంటే కరువుకాటకాలు వస్తాయని, ధర్మం నశించిపోతుందని వాపోయారు. వారి ఆగ్రహానికి గురికావలిసి వస్తుందని భయపడిన పూలే తండ్రి చదువుని మద్యలో మాన్పించారు. అవి భాల్యవివాహపు రోజులు. పదమూడు సంవత్సరాల వయస్సులో పూలే సావిత్రిభాయిని వివాహం చేసుకున్నారు. వివాహానంతరం పూలే తన చదువును కొనసాగించేరు. ఆ రోజుల్లో ఒక ఆధిపత్య వర్గం వారి వివాహానికి పూలే వెళ్లారు. ఈ విషయం ఆరోజుల్లో పెద్ద కలకలం రేపింది. ఒక శూద్రడిని వివాహానికి పిలవడం పట్ల సంప్రదాయ ఆధిపత్య పెద్దలు యాగి చేశారు. పూలే రాకతో తమ వర్గం అపవిత్ర అయ్యాపోయిందని గగ్గోలు పెట్టారు. ఈ విషయం జ్యోతిరావు పూలే అవమానంగా భావించారు.మహారాష్ట్ర ఋషులు తుకారాం, జ్ఞానేశ్వర్, క్రైస్తవ సంస్కర్త మార్టిన్ లూథర్ల రచనలు చదివి పూలే స్ఫూర్తి పొందారు. సమాజంలో అసమానతలకు కులవ్యవస్థే మూలమనే సత్యాన్ని జ్యోతిరావు పూలే గ్రహించారు. ఈ అసమానతలకు వ్యతిరేకంగా దళిత, గిరిజన, బలహీనవర్గాల వారిని, ప్రజలను చైతన్యం చేయుటకు పూలే సంకల్పించారు. శూద్ర, అతిశూద్ర కులాలలో పురుషులతో సమానంగా మహిళలు కూడా విద్యావంతులు కావాలని పూలే పిలుపునిచ్చారు. పూణే నగరం లో పాఠశాలను నిర్మించారు. తానే స్వయంగా విద్యావతిగా చేసిన భార్య సావిత్రిభాయిని ఆ పాఠశాలలో ఉపాధ్యాయరాలుగా నియమించారు. సావిత్రిభాయి పూలే దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయరాలు. మహిళలకు చదువు నేర్పి చైతన్యం చేస్తున్నందుకు జ్యోతిరావు పూలే కుటుంభంపట్ల కొన్ని వర్గాల వారు పలు ఆంక్షలు విధించారు. అయిన పూలే వెనకడుగు వేయలేదు, ఎవ్వరికీ బెదరలేదు. మహిళను విద్యావంతులుగా చేసే కృషిని ధైర్యంగా కొనసాగించారు. ఆ కృషిలో ఘనమైన పురోగతిని సాదించారు. శూద్ర, అతిశూద్ర కులాల మహిళలలో విద్యావికాశాన్ని సాదించినందుకు బ్రిటిష్ వలస పాలకులు పూలేని ఘనంగా సన్మానించారు.పూలే, సావిత్రిభాయి దంపతులకు సంతానం కలగలేదు. ఒక వితంతువుకు పుట్టిన బిడ్డను దత్తత తీసుకున్నారు. ఆ బిడ్డకు యశ్వంత్ అనే నామకరణం చేసి పెంచుకున్నారు. రైతు కూలీలు, వ్యవసాయదారుల కష్టాలను వివరిస్తూ 'గులాంగిరి' అనే పుస్తకాన్ని పూలే రచించారు. ఇది ఆయన రచనలో కెల్లా తలమానికమైనది. అలాగే కొన్ని వర్గాలవారు చేస్తున్న దోపిడిని వివరిస్తూ 'తృతీయ రత్న' అనే నాటకాన్ని కూడా పూలే వ్రాశారు. ఈ నాటకం పెద్ద సంచలనం సృష్టించింది. 'రైతు కోరడా' అనేది పూలే మరో గ్రంథం. "శూద్రులకు విద్యలేనందున జ్ఞానం లేకుండా పోయిందని, జ్ఞానం లేనందున నైతికత లుప్తమయ్యిందని, నైతికత లేనందున ఐక్యమత్యములోపించిందని, ఐక్యమత్యము లేనందున శక్తి కుంటుపడుతుందని, శక్తి లేకపోతే శూద్రులు అవివేకు గురవుతున్నారని పూలే మహాశయుడు వివరించారు. 'సత్యశోధక సమాజాన్ని' అనే సంస్థను స్థాపించి సత్య ధర్మాన్ని పూలే ప్రచారం చేశారు. స్త్రీ, పురుష సమానత్వం కోసం జీవితాంతం కృషి చేశారు. గుజరాత్ రాష్ట్రాన్ని వరదలు అతలాకుతలం చేసినప్పుడు పూలే ఆయన అనుచరులు వరద ప్రాంతానికి వెళ్ళి సహాయమందించారు. మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం అధర్స, స్ఫూర్తిదాయక గ్రంథం. సామాజిక సమరానికి ఒక ప్రతీక. సమసమాజ స్థాపనకు మార్గం. వర్తమాన భారతదేశంలో అసంఖ్యాకులు పూలే జీవితం, కృషి నుంచి స్ఫూర్తి పొందుతున్నారు. భావితరాలకు మానవతావిలువలు తెలియజేసేవిధంగా అన్ని స్థాయిలలో పూలే జీవితాన్ని పాఠ్యాంశ్యము గా ఉంచాలని పులేవాదులు కోరుతున్నారు. పూలే జన్మదిన్నాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'సామాజిక సాధికారత దినోస్తవంగా' ప్రకటించి అధికారకంగా జయంతి వేడుకలు జరపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే మరణించిన ఏడాదికి భారత రాజ్యంగ నిర్మాత డా. భీమ్ రావు రాంజీ అంబేద్కర్ జన్మించారు. ఇది కాకతాళీయామే అయినా పూలే ఆశయ సాదనకు మరో మహాత్ముడు జన్మించినట్లయ్యింది. సమసమాజ స్థాపనకు, అనాగారిన వర్గలకోసం పాటుపడిన పూలే జన్మదిన్నాన్ని భారతీయులు అందరు గుర్తుంచు కోవాలిసిన అవసరం ఎంతైనా ఉన్నది. బడుగు, బలహీన వర్గాల ప్రజలకోసం, దళిత, గిరిజన జాతి సంక్షేమం కోసం జీవితాన్ని అంకితం చేసిన పూలే 1890 నవంబరు 28న కాలధర్మం చెందారు. దేశ, జాతి, ప్రజా స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన జ్యోతిరావు పూలేని మహారాష్ట్ర వాసులు 'రాష్ట్రపిత'గా పిలుస్తుంటే, భారతదేశ ప్రజలు 'మహాత్ముడని' తమ మనసుల్లో నిలుపుకున్నారు.మహనీయుడు పూలే గార్ని స్మరించండి. ఈ వ్యాసాన్ని దయచేసి సామాజిక మాద్యమాలలో, సమాహాలలో పంచుకొని సామాజిక చైతన్యానికి కారకులు కండి ఆదర్శమూర్తి పూలే జీవితం ఆచరణీయం. పూలే జయంతి సందర్బంగా అందరం జోహార్లు పలికి మహనీయున్ని స్మరిద్దాం.ప్రభాకర్ మేకల.ఇదినిజం దినపత్రిక.బ్యూరో ఇంచార్జ్

## రాష్ట్రవ్యవసాయశాఖమంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి హ్యాట్రిక్ విజయం ఖాయం. వ్యవసాయ సహకార పరపతి సంఘం మాజీ డైరెక్టర్..డాక్టర్ కొప్పోలు నాగభూషణం యాదవ్.



నెల్లూరు (ఇదినిజం బ్యూరో ఇంచార్జ్ ):సర్వేపల్లి నియోజకవర్గంలో వైఎస్ఆర్ సీపీ అభ్యర్థిగా మూడోసారి పోటీ చేస్తున్న రాష్ట్రవ్యవసాయశాఖమంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధిస్తారని కృష్ణపట్నం ప్రాథ మిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మాజీ డైరెక్టర్, కృష్ణపట్నం పంచాయతీ మాజీ వార్డు సభ్యులు, వెటరన్ జర్నలిస్ట్ డాక్టర్ కొప్పోలు నాగభూషణం యాదవ్ చెప్పారు. రాష్టంలో మరల వైఎస్ఆర్ సీపీ విజయం సాధించి రాష్ట్ర ముఖ్య మంత్రి గా వైఎస్ జగన్మోహన్ రెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యేగా కాకాణి గోవర్ధన్ రెడ్డి విజయం సాధించే విధంగా తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈనేపద్యంలో రాష్ట్ర మంత్రి కాకాణి సమక్షంలో బుధవారం వైసీపీలో చేరినట్లు జర్నలిస్ట్ నాగభూషణం తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా పాలన సాగిస్తున్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనకు ఆకర్షితులై వైఎస్ఆర్ సీపీ లో చేరినట్లు చెప్పారు. సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కి ఎన్నికలల్లో అండగా ఉంటామని చెప్పారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయం అన్నారు

## తెలుగుసంప్రదాయాల ప్రతీక గో ప్రదర్శన .



ఉదయగిరి వాస్తవ తెలంగాణప్రతినిధి.

మర్చిపోయిన తెలుగు సాంప్రదాయాల ప్రత్యేకతను తెలియపరిచేందుకే వివేకానంద యూత్ ఆధ్వర్యంలో తెలుగు వస్త్రధారణతో గో ప్రదర్శన చేశారు. మంగళవారం స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి శివాలయం దేవస్థానం వరకు ఉగాది పండుగ సందర్భంగా తెలుగు సాంప్రదాయాలను గుర్తు చేసుకునేందుకు వివేకానంద యూత్ గోమాతతో ప్రదర్శనగా వెళ్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఆవుల భూపతి రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తెలుగు సాంప్రదాయాలు వచ్చే తరానికి గుర్తుండాలంటే ప్రతి ఉగాదిని అందరూ సాంప్రదాయ పద్ధతిలో జరుపుకోవాలన్నారు. ముఖ్యంగా వివేకానంద యూత్ వెనుకబడిన మెట్ట ప్రాంతంలో నిరుద్యోగం వలసల నివారణ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు అనే కార్యక్రమాలు చేపట్టామని ఈ ఏడాది నుండి మరింతగా అభివృద్ధి చెందేందుకు ఒక నిర్దిష్టమైన పద్ధతిలో నిరుద్యోగులను మహిళలను అభివృద్ధి చేసేందుకు నాలుగు పద్ధతిలో వారు ఎంచుకున్న వృత్తులలో వారికి నచ్చిన విధంగా శిక్షణ ఇచ్చి ప్రస్తుత టెక్నాలజీతో మరింతగా అభివృద్ధి చెందేందుకు వారికి తగిన ఆర్థిక సహాయం సంకూర్చేందుకు వివేకానంద యూత్ ముందుకు వచ్చిందని అలాగే అవసరం ఉన్న నియోజకవర్గాల్లో వివేకానంద యూత్ సొంతంగా ఎన్నికలకు పోటీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అనేకమంది భక్తులు యువత నిరుద్యోగులు తెలుపు వస్త్రాలతో ఆకర్షణీయంగా నిలిచారు.

# ఆత్మకూరులో వైసీపీకి భారీ షాక్



**–టీడీపీలో చేరిన ఎంపీపీ, సర్పంచి**

ఆత్మకూరు (ఇదినిజం ప్రతినిధి ):ఆత్మకూరులో వైసీపీకి భారీ షాక్ తగిలింది. ఆత్మకూరు రూరల్ ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, రావులకొల్లు సర్పంచి రామిరెడ్డి మోహన్‌రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి టీడీపీలో చేరారు. నెల్లూరు పార్లమెంట్ ఎన్‌డీఏ ఎంపీ అభ్యర్థి శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిగారు, ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ ఆనం రామనారాయణరెడ్డి గారి ఆధ్వర్యంలో వారు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి వి.పి.ఆర్ గారు, ఆనం రామనారాయణరెడ్డి గారు పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందని, టీడీపీ అభ్యర్థుల గెలుపుకోసం కష్టపడి పనిచేయాలని సూచించారు.

## తప్పిన పెను ప్రమాదం



ఉదయగిరి వాస్తవ తెలంగాణప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోని దుర్గం పల్లి గ్రామానికి చెందిన సింగన బోయిన సన్నీ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలింది బుధవారం ఆ బాలుడు నివాసంలో టీవీ స్విచ్ ఆన్ చేసే క్రమంలో ఒక్కసారిగా విద్యుత్తు నేరుగా సరఫరా కావడంతో ఆ బాలుడు ఎడమ చేతి వేళ్ళు కాలిపోయింది గాయపడిన ఆ బాలుని నెల్లూరుకు తరలించారు గ్రామస్తులు మాట్లాడుతూ గత కొద్ది నెలలుగా దుర్గంలోని అన్ని ఇళ్లకు నేరుగా విద్యుత్ సరఫరా అవుతుందని వాపోయారు

## నెల్లూరు ని స్మార్ట్ సిటీ గా చేసేందుకు నారాయణ ని గెలిపించండి





**పొంగూరి రమాదేవి తో ప్రచారం.**

నెల్లూరు (ఇదినిజం ప్రతినిధి ):మాజీ మంత్రివర్యులు తెలుగుదేశం,జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి పొంగూరు నారాయణ గారిని సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించండి,ఈ ప్రాంతంలో ఎండ్ టు ఎండ్ రోడ్లు వేసి అభివృద్ధిని సాధించిన నారాయణ కి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి నెల్లూరు ని స్మార్ట్ సిటీ గా చేసేందుకు సహకరించండి అంటూ వారి సతీమణి శ్రీమతి పొంగూరి రమాదేవి తో ప్రచారం లో పాల్గొని మద్దతు తెలిపిన జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,5వ డివిజన్ నాయకుడు రవి మరియు స్థానిక
తెలుగుదేశం,జనసేన కార్యకర్తలు..

## కలిగిరిలో విపిఆర్, కాకర్ల ఎన్నికల ప్రచారం :



సేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చానని స్పష్టం.

నెల్లూరు (ఇదినిజం బ్యూరో ఇంచార్జ్ ):ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని నెల్లూరు పార్లమెంటు టిడిపి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ తో కలిసి కలిగిరి మండల కేంద్రంలో డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించారు. ముందుగా కలిగిరి చేరుకున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. శాలువాలు పుష్పగుచ్చాలతో సత్కరించారు. అనంతరం కాకర్ల సురేష్ తో కలిసి కలిగిరి పట్టణంలోని శ్రీ కలుగోలమ్మ అమ్మవారిని దర్శించుకుని ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. చిరు వ్యాపారులను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ప్రతి దుకాణంలోకి వెళ్ళి వారితో ముచ్చటిస్తూ కరపత్రాలు అందిస్తూ ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా కాకర్ల సురేష్ ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విన్నవించారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారుల నుంచి ప్రజల దాకా ప్రచారానికి అనూహ్య స్పందన లభించింది. అనేకమంది తమ సమస్యలను, వైసిపి ప్రభుత్వంలో పడుతున్న ఇబ్బందులను నేతల దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై స్పందించిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కాకర్ల సురేష్ ప్రజల సమస్యల పరిష్కారం కోసమే రాజకీయాల్లోకి వచ్చామని, తాము గెలిచిన వెంటనే అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు. కలిగిరి ప్రాంతంలో ప్రజలు సాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గెలిచిన వెంటనే తప్పకుండా నీటి వసతి ఏర్పాటు చేస్తామన్నారు. వేమిరెడ్డి మాట ఇస్తే మర్చిపోవడం జరగదని, ఈ విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో భారీ సంఖ్యలో టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు

## ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల తరగతులు, మనబడి నాడు నేడు పనుల పరిశీలన



ఉదయగిరి వాస్తవ తెలంగాణప్రతినిధి: మండల కేంద్రమైన ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి 1 షేక్ మస్తాన్ వలి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉదయగిరి దళితవాడ నందు భవిత కేంద్రంలోని ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల తరగతులు, నాడు నేడు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి వారు ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను తాము దివ్యాంగులము అనే భావన వారి మనసులో రాకుండా వారిని ప్రేమతో ఆప్యాయంగా పలకరిస్తూ విద్యాబుద్ధులు నేర్పించాలని తెలియజేస్తూ హియరింగ్ విద్యార్థులతో సైన్ లాంగ్వేజి లో వారి పేర్లు రాయించారు. స్వర్ణ టోల్ ప్లాజా అందించిన సైక్లింగ్ వాకరు, ఫిజియోథెరపీ ఎక్సర్సైజెస్ బాల్స్, రోలర్స్ తదితర వస్తువులను స్వయంగా పరిశీలిస్తూ %×జు¬% టీచర్స్ దివ్యాంగులైన పిల్లలచే ఈ పరికరాలను ఉపయోగిస్తూ శారీరకంగానూ మానసికంగానూ దృఢంగా ఉండే విధంగా తయారు చేయాలని తెలియజేశారు . మనబడి నాడు నేడు పనులను పరిశీలిస్తూ ముఖ ద్వారమును బాగా అందంగా ఉండే విధంగా రూపొందించాలని పనులలో నాణ్యమైన వస్తువులను వాడుతూ నాణ్యతతో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు. అంగన్వాడి కేంద్రంను పరిశీలించి 5ం వయసుగల విద్యార్థులు అందరినీ ఒకటవ తరగతి చేర్పించాలని తెలియజేశారు. పాఠశాల,భవిత కేంద్రం యొక్క అన్ని రికార్డులను పరిశీలిస్తూ %జదీూ,=ూ%2 పరీక్షల తర్వాత జవాబు పత్రాలను మూల్యాంకనం చేసి ప్రతి విద్యార్థికి ప్రోగ్రెస్ కార్డులను అందించి ఏప్రిల్ 23వ తేదీ నాడు పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించి విద్యార్థుల ప్రగతిని తెలియజేయాలని, ప్రమోషన్ చార్టు రెండు కాపీలను మండల విద్యాశాఖ అధికారి కార్యాలయమునకు చేర్పించాలని తెలియజేశారు .. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్ షబ్బీర్, రామకృష్ణారెడ్డి, నరసింహులు,బోసు,నందిని పాల్గొన్నారు.

## తనను గెలిపిస్తే కోవూరు అన్నీ విధాలా అభివృద్ధి : ప్రశాంతి రెడ్డి హామీ





నెల్లూరు (ఇదినిజం బ్యూరో ఇంచార్జ్ ):కోవూరు నియోజకవర్గం ప్రశాంతంగా ఉండాలన్నా%ొ% అన్నీ విధాలా అభివృద్ధి చెందాలన్న తనను ఆశీర్వదించి గెలిపించాలని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆమె కొమరిక గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్ రెడ్డితో కలిసి కొమరిక గ్రామానికి వెళ్లిన ప్రశాంతిరెడ్డికి స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తనను గెలిపించాలని ప్రశాంతి రెడ్డి ప్రజలను కోరారు. రెండేళ్లకు ముందు వరదల సందర్భంగా ముదివర్తిపాళెం వద్ద పెన్నానది కరకట్ట తెగి రైతులతో పాటూ ఆక్వా రైతులు తీవ్రంగా నష్టపోయారని స్థానిక ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి రైతులను పట్టించుకోలేదని ఈ సందర్భంగా స్థానిక రైతులు ప్రశాంతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తాను ఎమ్మెల్యేగా విజయం సాధించిన వెంటనే న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. టిడిపిలోకి అధికారంలోకి రాగానే కొమరిక గ్రామానికి సంబంధించి మైపాడు %--% ముదివర్తిపాళెం లింక్ రోడ్డుతో పాటూ పెన్నానదిపై కాజ్ వే నిర్మించి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని ప్రశాంతి రెడ్డి హామీ ఇచ్చారు. అలాగే టిడిపి సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రత్యేకించి మహిళలకు ఎంతో మేలు జరగనుందని పేర్కొన్నారు. కొమరికలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజాసేవ చేయాలనే ధృడ సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చానని, ఎప్పుడూ తాను ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రశాంతి రెడ్డి హామీ ఇచ్చారు. వచ్చే నెల 13వ తేదీ జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనకు, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి తమను గెలిపించాలని కోరారు

# ముస్లీం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు :ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి.



ఆత్మకూరు (ఇదినిజం ప్రతినిధి ):నెల రోజుల పాటు కఠిన ఉపవాసదీక్షలు పూర్తి చేసుకుని ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) పర్వదినాన్ని జరుపుకుంటున్న ఆత్మకూరు నియోజకవర్గ ముస్లీం సోదరులకు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.అల్లాహ్ దీవెనలతో నియోజకవర్గ ప్రజలకు, సర్వమానవాళికి శుభాలు కలగాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ విశిష్టత అని, సామరస్యానికి సుహృద్భావానికి, సర్వమానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక్ష అన్నారు. ముస్లీం సోదరులు రంజాన్ పర్వదినాన్ని తమ కుటుంబసభ్యులు, బంధుమిత్రులతో ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు.

# ఇఫ్తార్ విందులో బొల్లినేని



సీతారామపురం, ఏప్రిల్ 10. వాస్తవ తెలంగాణప్రతినిధి : టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సేవలు రాష్ట్రానికి అవసరమని రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడుని చేసుకుందామని ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు తెలిపారు. మంగళవారం రాత్రి మండలంలోని బసినేని పల్లి, సీతారామపురం గ్రామాలలో పవిత్ర రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసి ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ లో పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్ కోసం టిడిపి అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఉందని,రాష్ట్ర ప్రజలు నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. మైనార్టీల అభివృద్ధికి టిడిపి నిరంతరం శ్రమిస్తుందని, రాష్ట్రంలోని మైనారిటీ సోదరుల మొగ్గు టిడిపి వైపు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చింతల శీను, గాజులపల్లి చంద్రారెడ్డి, పిడుగు రమేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# 34 మరియు 35 డివిజన్లలో ఎన్నికల ప్రచారం.



నెల్లూరు(ఇదినిజం బ్యూరో ఇంచార్జ్ ): నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 34 మరియు 35 డివిజన్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. రాష్ట్రంలో ప్రజలందరూ ఒక స్థిర నిర్ణయంతో ఉన్నారు. వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీని ఇంటికి పంపించాలి. తెలుదేశం పార్టీ, జనసేన పార్టీ, బీజేపీ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారు. నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. గత ఐదేళ్లుగా ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో అగ్రగామిగా అభివృద్ధి చెందాలంటే అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్న భావన ప్రజల్లో ఉంది. నెల్లూరు రూరల్ నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.వైసిపి నాయకుల బెదిరింపులకు వాలంటీర్లు భయపడి రాజీనామాలు చేయొద్దు. ప్రజలకు సేవచేసే వాలంటీర్లు ను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించం. వాలంటీర్లు యధావిధిగా చంద్రబాబు కొనసాగిస్తారు. వారికి రెట్టింపు జీతాలు పెంచుతామని హామీ ఇచ్చిన చంద్ర బాబు గారు. నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. మీకు ఏ సమస్య వచ్చినా, కష్టం వచ్చినా నేను అండగా ఉంటా. తెలుగుదేశం పార్టీ తరపున నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని, అలాగే నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే గా పోటీ చేస్తున్న నన్ను సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించండి. నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.

# ఉదయగిరి మండలం లో మేకపాటి రాజన్న గెలుపుకై ఇంటి ఇంటీ ప్రచారంలో దూసుకుపోతున్న ఉదయగిరి మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి



ఉదయగిరి వాస్తవ తెలంగాణప్రతినిధి : వందలాది జగనన్న మేకపాటి రాజన్న సైన్యం తొ కలసి నేడు ఉదయగిరి మండలంలోని మాసాయిపేటలలో ప్రతి గడపకు వెళ్ళి ఉదయగిరి నియోజకవర్గం లో ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేయనున్న మేకపాటి రాజగోపాల్ రెడ్డి గారికి, ఎంపీగా పోటీచేస్తున్న విజయసాయి రెడ్డి గారికి రెండు ఓట్లు వేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉదయగిరి మండల కన్వీనర్ సీఎం ఓబుల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి మహిళా నాయకురాలు వెంకటమ్మ, సచివాలయ కన్వీనర్ తురక రమణయ్య, మన్నేటి చిన్న బాలరెడ్డి నాయకులు కరెంటు ఓబుల్ రెడ్డి శివమణి, స్వర్ణ గురయ్యా, సునీల్, సాయి మరియు నాయకులు కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని రాజగోపాల్ రెడ్డికి తప్పకుండా ఓట్లు వేయాలని కోరారు

# రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ కార్యదర్శి పి. సి. అల్లూరు రాజు మండల ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు



సీతారామపురం, ఏప్రిల్ 10. వాస్తవ తెలంగాణప్రతినిధి :మండల ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలను రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ కార్యదర్శి పి.సి. అల్లూరు రాజు తెలిపారు.బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేస్తూ ముస్లిం సోదర సోదరీమణులు విశిష్టంగా ప్రార్థనలు నిర్వహించి వేడుకలను జరుపుకోవాలన్నారు.

# కుర్రపల్లి బీసీ కాలనీలో పునర్నిర్మాణం కోసం ప్రత్యేక పూజలు



ఉదయగిరి వాస్తవ తెలంగాణప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోని కర్రపల్లి బీసీ కాలనీలో స్థానికంగా రామాలయ నిర్మాణం ప్రారంభించి సుమారు 15 సంవత్సరాలు అయినా ఇప్పటికీ పూర్తి కాక నిర్మాణంలోని ఉండిపోయింది. ఇందుకు సంబంధించి రామాలయం పునర్ నిర్మాణం కొరకు హెూమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ మా గ్రామంలో నిర్మిస్తున్న రామాలయం త్వరగా ఎటువంటి అడ్డంకులు లేకుండా పూర్తిస్థాయిలో పనులు జరిగే విధంగా ఉండేందుకు హెూమం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కొంతమంది దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొనడం జరిగింది.

# ముస్లిం సోదర సోదరిమణులకు రంజాన్ శుభాకాంక్షలు

**బుడ్డ భాగ్యరాజ్ మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు**



తూప్రాన్ వాస్తవ తెలంగాణన్యూస్ ప్రతినిధి నవీన్ : ఈద్-ఉల్-ఫితర్ (పవిత్ర రంజాన్) పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ గొప్ప మాసంలో కఠోర ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద గొప్ప పండుగల్లో ఒకటి రంజాన్ అని కొనియాడారు. చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని అన్నారు. ఈ పవిత్ర మాసం దీక్షలు , ప్రేమ, దయ సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందని పేర్కొన్నారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని అన్నారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ, దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. అల్లా దయతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఈ పండుగ మానవాళికి ఇచ్చే సందేశమని పేర్కొన్నారు. కుల మతాలకతీతంగా ఒకరి పండుగలను మరొకరు సోదర భావంతో కలిసిమెలిసి జరుపుకునే సంస్కృతి మన తెలంగాణ వారిదిన్నారు. ముస్లిం సోదరులు చేసే ప్రార్థనలు సఫలం కావాలని, అల్లా దీవెనలతో రాష్ట్ర ప్రజలకు సకల శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు. మరో సారి ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మర్రిపాడు తెలుగుదేశం పార్టీ ప్రజాగళం సభను విజయవంతం చేద్దాం.

మర్రిపాడు (ఇదినిజం బ్యూరో ఇంచార్జ్ ): సోమవారం, సాయంత్రం 4.00 గంటలకు మర్రిపాడు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ ఆనం రామనారాయణరెడ్డి మరియు నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రజాగళం సభను ఏర్పాటు చెయ్యడం జరిగింది.ముందుగా మర్రిపాడు వెల్కమ్ ఫ్యామిలీ డాబా నుండి ర్యాలీగా వెళ్లి ఏపిలగుంట రోడ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజాగళం సభలో పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి పెద్దలు మాజీ మంత్రి వర్యులు, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ ఆనం.రామనారాయణ రెడ్డి , తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి శ్రీ వేమిరెడ్డి.ప్రభాకర్ రెడ్డి , ఉదయగిరి ఎమ్మెల్యే శ్రీ మేకపాటి.చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొమ్మి.లక్ష్మయ్య నాయుడు, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని.కృష్ణయ్య , మాజీ ఎమ్మెల్యే కంభం.విజయరామిరెడ్డి , గుటూరు మురళి కన్నబాబు మరియు జనసేన, బీజేపీ పెద్దలు పాల్గొంటున్నారు. కావున ఈ కార్యక్రమనికి తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రజాగళం సభను విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.




# కెసిఆర్ బహిరంగ సభ స్థల పరిశీలన చేసిన

**ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్.**



చోట కుర్//వాస్తవ తెలంగాణన్యూస్: ఏప్రిల్ 10 సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం పరిధి లోని సుల్తాన్పూర్ ఎమ్మెస్ ఫంక్షన్ హాల్ నేషనల్ హైవే 161పక్కన ఏప్రిల్ 16తేదీన బి ఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు అందోల్ నియోజకవర్గానికి జహీరాబాద్ పార్లమెంట్ ఎలక్షన్ కు సంబంధించిన భారీ బహిరంగ సభ నిర్వహించే స్థల ప్రాంగణాన్ని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ బుధవారం రోజున రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డితో కలిసి పరిశీలించారు అనంతరం చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన పార్లమెంట్ ఎలక్షన్ సంబంధించి కెసిఆర్ సభ ఉన్నందున ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ నాయకులు ఈ సభను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమం లో చోట కుర్ మండల అధ్యక్షులు చౌకపల్లి శివకుమార్, పుల్కల్ మండల అధ్యక్షులు, విజయ్ కుమార్, రాష్ట్ర ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు, మాసంపల్లి నారాయణ, పుల్కల్ ఎంపీపీ చైతన్య విజయ భాస్కర్ రెడ్డి,మాజీ గ్రంథాలయ చైర్మన్ నరహరెడ్డి, సుల్తాన్పూర్ ఎంపిటిసి మాణిక్ రెడ్డి, దర్శన్ రెడ్డి, పెంటయ్య, చంద్రయ్య, సుభాష్, ఎస్సీ అట్రాసిటీ మెంబర్ కాశ పాగ ఇమ్మయ్య , బిసి సెల్ అధ్యక్షుడు మల్లేశం అనంత్ యాదవ్ సీనయ్య, రమేష్, అనిల్, శ్రీహరి, కృష్ణంరాజు,బి ఆర్ ఎస్ పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు,.

# జిల్లాకు ఎన్నికల పరిశీలకుల నియామకం



నెల్లూరు, (వాస్తవ తెలంగాణప్రతినిధి) జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, కోవూరు, ఆత్మకూరు నియోజక వర్గాలకు సాధారణ పరిశీలకులుగా నితిన్ సింగ్ బదారియా ను ఎన్నికల సంఘం నియమించింది. అలాగే కందుకూరు, కావలి, ఉదయగిరి నియోజక వర్గాలకు సాధారణ పరిశీలకులుగా రామ్ కుమార్ గౌతమ్ ను నియమించడం జరిగింది. సర్వేపల్లి నియోజకవర్గ సాధారణ పరిశీలకులు గా కరీ గౌడ ను ఎన్నికల సంఘం నియమించింది. పోలీసు పరిశీలకులు గా అశోక్ టి దూదే ను కావలి, ఆత్మకూరు, కోవూరు, నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, ఉదయగిరి నియోజక వర్గాలకు నియమించడం జరిగింది. సర్వేపల్లి నియోజక వర్గానికి అరవింద్ సాల్వే ను నియమించడం జరిగింది.పోలీస్ పరిశీలకులు ఏప్రిల్ 25 నుండి మే 13 వరకు ,సాధారణ పరిశీలకులు ఏప్రిల్ 25 నుండి జూన్ 4 వరకు జిల్లాలో విధులలో ఉంటారు.

# మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి,మల్కాజ్ గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ



మేడ్చల్ వాస్తవ తెలంగాణన్యూస్:ఉగాది పర్వదినాన మాజీ మంత్రి మేడ్చల్ నియోజకవర్గ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, మల్కాజ్ గిరి నియోజకవర్గ శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శ్రీ క్రోధి నామ సంవత్సర తెలుగు నూతన సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన మేడ్చల్ మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పారీమేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి,మల్కాజ్ గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ్మ అధ్యక్షులు చెర్వుకొమ్ము శేఖర్ గౌడ్, కౌన్సిలర్స్ కౌడే మహేష్ కురుమ,అత్వెల్లి సందీప్ గౌడ్,కో ఆప్షన్ సభ్యులు ఆకిటి నవీన్ రెడ్డి,మేడ్చల్ మున్సిపల్ బీ ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మెరుగు మోహన్ రెడ్డి బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పిట్టలవాడలో మురుగు నీటితో ఇబ్బంది పడుతున్నా కాలనీ వాసులు



మనోహరబాద్ వాస్తవ తెలంగాణన్యూస్ ప్రతినిధి నవీన్ : మనోహరబాద్ మండలం దండుపల్లి గ్రామ పిట్టల వాడలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీని శుభ్రం చేయకపోవడంతో రోడ్డెక్కిన మురికి నీరుతో ఇబ్బందులు పడుతున్నారు మనోహరాబాద్ మండలం దండుపల్లి గ్రామ గ్రామమైన పిట్టలవాడలో సుమారు 150 నుండి 200 మంది ఇండ్లు నిర్మించుకుని జీవనం సాగిస్తున్నారు వీరు ఉదయం కూలి పనులకు ఇతర పనులకు వెళ్లి సాయంత్రం వస్తుంటారు గత ఆర్నెల్లుగా నుండి మురుగు కాలువలు రోడ్డుపై పరుతున్న పట్టించుకునేవాడు లేరని మురుగు నీటి తో దూరం నుంచి నీరు తెచ్చుకు%శీ%టున్నట్టు వారు తెలిపారు, నల్లాల నుండి నీరు రోజు ఒక బిందె నీళ్లు మాత్రమే వస్తున్నాయని అవి ఏమాత్రం సరిపోవని అన్నారు కుటుంబ అవసరాలకు ఉన్న ఒకే ఒక బోరు కాలిపోయి మూడు నెలలు అవుతున్న మాజీ సర్పంచ్ వార్డు సభ్యులకు అధికారులకు సెక్రటరీకి తెలిపిన పట్టించుకోవడంలేదని కాలనీవాసులు చెబుతున్నారు గత ఆరు నెలలుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీని సఫాయి కార్మికు లు శుభ్రం చేయకపోవడంతో డ్రైనేజీలో చెత్త పడి మురికి నీరు రోడ్డుపైకి రావడంతో నడవడానికి కూడ ఇబ్బందులు పడుతున్నామని దీనితో దోమలు ఎక్కువై అనారోగ్యానికి గురవుతున్నామని చెప్పారు, వెంటనే గ్రామ సెక్రటరీ స్పెషల్ అధికారులు సంబంధిత అధికారులు అండర్ గ్రౌండ్ డ్రైనేజీని శుభ్రం చేయాలని బోర్ మరమ్మతి చేసి నీటి వచ్చేలా చేయాలని పిట్టల వాడ కాలనీవాసులు సకత్ వాల శేఖర్ , కౌసల్య , కళావతి , పద్మ కాలనీ వాసులు కోరుతున్నారు

# మద్యం బాటిళ్లు పట్టుకున్న పోలీసులు



సీతారామపురం, ఏప్రిల్ 10. వాస్తవ తెలంగాణప్రతినిధి :మండలంలోని బాసినేని పల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యాన్ని ఎస్సై పత్తిపాటి అనూష పట్టుకున్నారు. బసినేని పల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మద్యం విక్రయిస్తున్నాడని సమాచారం రావడంతో వ్యక్తి వద్ద తనిఖీ చేయగా 13 మద్యం బాటిళ్లు లభ్యమయ్యాయని వ్యక్తిపై కేసు నమోదు చేశామన్నారు. అక్రమంగా మద్యం తరలించినా, విక్రయించిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

